రాధాస్వామి దయాల్ కీ దయా రాధాస్వామి సహాయ్

# తెలుగు ప్రేమ ప్రచారక్

Regd. No. AP/KD.14/2019-21
Dt.04-01-19 supdt.of P.O.KKD
ISSN 0974 - 8288

**TELUGU PREM PRACHARAK**
(WEEKLY)

సరన్ తేరీ హమ్ ఆయే ప్రభూ జీ, లాజ హమారీ తుమ్‌కో ।
రాజనీతి సద్-భక్తి-రీతి, దోయీ సిఖాఓ హమ్‌కో ॥

WPP RNI. No. 3190/57
Regd. No. AP/VM-03/WPP/2019-21
Licence To Post without Prepayment
at Kakinada Head Post Office

సంవత్సర చందా రూ. 52-00

రాధాస్వామి సంవత్ 203

సంపుటి - 88 | 06-10-2020 మంగళవారం | సంచిక - 10

బార్ బార్ కర జోర కర, సవినయ కరూం పుకార్ । సాధ సంగ మోహిం దేవ నిత, పరమ గురూ దాతార్ ॥ (1)

కృపాసింధు సమరథ్ పురుష, ఆది అనాది అపార్ । రాధాస్వామి పరమ పితు, మైం తుమ సదా అధార్ ॥ (2)

బార్ బార్ బల జాఊం, తన మన వారూం చరన పర్ । క్యా ముఖ లే మై ం గాఊం, మెహర్ కరీ జస కృపా కర్ ॥ (3)

ధన్య ధన్య గురుదేవ్, దయాసింధు పూరన ధనీ । నిత్త కరూం తుమ సేవ్, అచల భక్తి మోహిం దేవ ప్రభు ॥ 4)

దీన అధీన అనాథ్ హాథ్ గహా తుమ ఆన కర్ । అబ్ రాఖో నిత సాథ్, దీనదయాల కృపానిధి ॥ (5)

కామ క్రోధ మద లోభ, సబ్ బిధి అవగునహార్ మైం । ప్రభు రాఖో మేరీ లాజ్, తుమ ద్వారే అబ్ మైం పడా ॥ (6)

రాధాస్వామి గురు సమరత్థ, తుమ బిన ఔరన దూసరా । అబ్ కరో దయా పరతక్ష, తుమ దర ఏతీ బిలంబ క్యోం ॥ (7)

దయా కరో మేరే సాఇయాం, దేవ ప్రేమ కీ దాత్ । దుఖ సుఖ కఛు బ్యాపే నహీం, ఛూటే సబ్ ఉత్పాత్ ॥ (8)

(Discourses on Radhasoami Faith)

## పరమగురు మహరాజ్ సాహబ్

**వారి పవిత్ర భండారా శుభ సందర్భమున వారి చరణకమలములయందు**
**సాష్టాంగ దండ ప్రణామములతో "తెలుగు ప్రేమ ప్రచారక్"**
**ఈ విశేష సంచికను భక్తి పూర్వకముగ సమర్పించుచున్నది.**

**2 జూన్ 1907 :-** సద్గురువునందు భక్తి విశ్వాసములు పుట్టి నామస్మరణము పక్వమగువరకు శబ్దము ప్రకటముకానేరదు. సద్గురువు సాక్షాత్తూ రాధాస్వామి దయాళుని స్వరూపమే. వారి రూపమును ధ్యానము చేసినచో ఆ నిజరూపముతో కలసిపోయినట్లే. రాధాస్వామి నామమెంత వాస్తవమైన నిజనామమనగా, ఆంతర్యమున దాని స్మరణ పక్వమయినచో నిజనామముతోనైక్యము లభించగలదు.

- (పరమగురు మహరాజ్ సాహబ్ వారి సెలక్టెడ్ బచన్స్ 18 )

## డిస్కోర్సెస్ ఆన్ రాధాస్వామి ఫెయిత్

### చైతన్యశక్తి విశేషాంగము (మస్తకాంగము) యొక్క అద్భుత తేజఃప్రకాశమును గుఱించిన వర్ణన :-

80. చైతన్యశక్తి యొక్క విశేషాంగము (మస్తకాంగము), అనగా, పరమ పురుషుడు, పరమసత్తా, పరమచేతనత, పరమానందముల స్వరూపమగుటయేగాక, పరమతేజోమయస్వరూపముకూడా అనగా మహాప్రకాశస్వరూపము గూడ నైయున్నాడు. ప్రకృతిశక్తులన్నియు, వానిఅన్నిటికిని సూక్ష్మదశారూపమైన విద్యుచ్ఛక్తిలోనికిమాఱినపుడు వానిపైనున్నకోశముల అడ్డు తొలగిపోయినందుననవి మహాప్రకాశమానములై పోవుచున్నవి. దీనినిబట్టి విద్యుచ్ఛక్తికన్నా నెన్నియోరెట్లు సూక్ష్మతరమైనట్టియు, విద్యుచ్ఛక్తికి ప్రాణభూతమైనట్టియు చైతన్యశక్తి, ఎంతఅఖండప్రకాశమానముగ నుండవలయునో ఊహించుకొనవచ్చును. వాస్తవమునకు, మనకు సామాన్యజ్ఞానము పొందుటకును, ఊహాకల్పనలుచేసికొనుటకును ఉపయోగించునట్టి మన సాధారణశక్తులు పరమపురుషుని పరమానందమయస్వరూపముయొక్క ప్రచండతేజఃప్రకాశముల అద్భుతరూపమునుగుఱించి ఊహామాత్రమైనను చేయుటకు తగనంత పనికిమాలినవియును, మహాతుచ్ఛములునైయున్నవి. కోటానుకోట్ల సూర్యుల మహాప్రకాశము ఒకబిందువంతస్థలములో నొకేక్షణములోనిమిడి ఏకత్రితమైపోయినదనుకొనుడు. అప్పుడు గల్గునట్టి మహాప్రచండతేజస్సును చూచి, ఆ దర్శనమువలన గలిగెడిజ్ఞానానందములను అనుభవించుటకు తగిన సమర్థత మన చక్షురింద్రియమున కేవిధముగనో చేకూరినదనికూడా అనుకొనుడు. అట్టి మహాప్రకాశముతోను, దాని ఆనందముతోను, పరమపురుషుని పరమప్రకాశమాన తేజస్స్వరూపము యొక్క అద్భుతశోభను పోల్చుకొనదల్చినయెడల, ఒకతుచ్ఛమైన నీటిబిందువునుచూచి దానితో మహాసముద్రముయొక్క మహాతరంగములను, దానిశోభను పోల్చుకొనుటవలెనే బహుహీనసాదృశ్యముగనుండును.

### చైతన్యశక్తి న్యూనాంగము యొక్క ప్రకాశ వర్ణనము

81. పై వర్ణననుబట్టి పరమచైతన్యశక్తి విశేషాంగము (మస్తకాంగము) యొక్క అపారానంత తేజఃప్రకాశమునుగుఱించి కేవలము స్థూలముగనే యూహింపసాధ్యమగును. ఇప్పుడు పరమపురుషుని న్యూనాంగమును (చరణాంగమును) గుఱించికూడ అదేవిధమైన కల్పనారూపములో వర్ణించెదము. పైన 76వ ప్రసంగములో వివరించనట్లు, ప్రస్తుతము రూపవంతమైన సృష్టినంతను వెనుకకు తిరగ త్రిప్పినట్లూహించుటచే చైతన్యశక్తి యొక్క న్యూనాంగమునుండియే యావత్తుసృష్టియు ప్రకటమైనదని విశదపడుచున్నది. ఇపుడు సృష్టినంతనొకసారి విహంగమ దృష్టితో జూచినయెడల యాలోకమునందే అనగా మనకు దృగ్గోచరమైన యాసృష్టిభాగములోనే సూర్యచంద్రతారాదినామములు గల యసంఖ్యాకదేదీప్యమానమహాగోళములు ప్రకాశించుచున్నట్లు తెలియగలదు. ఇంతకుముందు 22వ ప్రసంగములో చెప్పినట్లు

## పరమగురు మహరాజ్ సాహబ్‌వారి పవిత్ర భండారా సందర్భమున ఆరతి సత్సంగములో దయామయులైన హుజూరువారు సంస్కృతములో రచించి పవిత్ర కుటుంబమువారిచే 28-10-2012న పఠించబడిన శబ్దము

**The Shabda of Gracious Huzur in Sanskrit Recited by Holi Family on 28th October 2012 on the Auspicious Occasion of the Bhandara of Param Guru Maharaj Sahab in Arati Satsang**

అథ ప్రేమ సూత్రం వ్యాఖ్యా స్యామః । సచ్చిదానంద స్వరూపం చైతన్యమ్ । (పరమగురు మహరాజ్ సాహబ్)
పరమ సతచిత్ ప్రేమానంద ప్రకాశ శబ్ద అనహద నాదస్వరూపమ్ ।
రాధాస్వామీ ధ్వన్యాత్మక శబ్ద ధున ఆది అనాది చైతన్యమ్ ।
రాధాస్వామీ సర్వకారణం అతివిఖ్యాతం మూల పరమతత్త్వం భజే ।

ప్రేమ సూత్రమును మేము వ్యాఖ్యానించుచున్నాము. చైతన్యము సచ్చిదానంద స్వరూపము.

'రాధాస్వామీ' పరమసత్‌చిత్ ప్రేమానంద ప్రకాశ అనాహద నాదస్వరూపము. ఆది అనాదియైన మూలచైతన్యము. రాధాస్వామీ సర్వకారణము, అతి విఖ్యాతమునైన మూలతత్త్వము. అట్టిదాని భక్తిని నేను చేయుచున్నాను.

***

ఈలోకము విశ్వసృష్టిలో తృతీయమహాఖండమైన పిండదేశములో నొకభాగము, ఈ పిండదేశమునకు పైనున్న ద్వితీయమహాఖండములోని అనగా బ్రహ్మాండములోని శక్తియును, తేజఃప్రకాశములు పిండ దేశముకన్ననెన్నియోరెట్లధికములై యున్నవి. కావున నీయఖండసృష్టిలోని యీ రెండు భాగములలోనే మానవమాత్రుని దర్శనశక్తి, విచారణశక్తులకు చూచుటకును ఊహించుటకును శక్యముకానంత ప్రబలతేజః ప్రకాశమున్నట్లు తేటపడుచున్నది. ఇప్పుడు చైతన్యశక్తి యొక్క అనాదియపార భండారమునకు క్రిందుగనున్నట్టి నిర్మలచైతన్యమండలముల యద్భుత తేజః ప్రకాశములనుగూడ పిండబ్రహ్మాండ దేశముల తేజః ప్రకాశములతో జేర్చినయెడల న్యూనాంగముయొక్క సంపూర్ణతేజః ప్రకాశములనుగుఱించి సరియైన అభిప్రాయమేర్పడగలదు. స్వతః ఈ న్యూనాంగము నిజముగ మానవదృష్టికి బొత్తిగ భరింపశక్యముకానంత మహాతేజోవంతమేయైనను విశేషాంగము యొక్క అఖండప్రచండ తేజఃప్రకాశముతో పోల్చిచూడగ నది సూర్యుని తేజస్సు నెదుట పూర్ణిమచంద్రుడు వెలవెలబోయినట్లే పసుపువర్ణముగ కన్పించును.

***

## సెలక్టడ్ బచన్స్-34

### పరమగురు మహరాజ్ సాహబ్

**తానన్నివిధముల నిర్బలుడైపోయెనని యనిపించుపరిస్థితి గల్గుట మహాదయ. భగవచ్చరణముల ధ్యానము సాగుటకును, వారి చరణములు పొందునిమిత్తమును, విరహము, బెంగలు ఎల్లప్పుడు నుండులాగునను ప్రార్థన చేయుచుండవలెను.**

ఏవిధమైన బలము లేకుండనుండునట్టి పరిస్థితి అనగా తన కేపనియు చేసికొనగల శక్తి యెంతమాత్రము లేదనియు, జరిగెడి పనులన్నియు నా భగవంతుని మహిమచేతను దివ్యేచ్ఛచేతనే సాగించబడుచున్నవనియు దృఢవిశ్వాసముగల పరిస్థితి యెవనికైన గలిగినచో, భగవంతుడతనిపైన మహాదయ చూపుచున్నట్లు తెలిసుకొనవలెను.

మనకు భగవద్దర్శనము కాకుండాచేయుచున్నది మన "అహమే" మాయ ఎంతవరకు వ్యాపించియున్నదో అంతవరకు "అహం" వ్యాపించియున్నది. అయినను మాయయొక్క కోశములలోగూడ తరహాలు గలవు. జీవునిపైనుండి ఈ కోశములు లేక తెరలు తొలగిపోవుచున్న కొలది భగవంతునితో సంబంధమెక్కువ గుచుండును. మానవునికి మనోఘట్టము మాటిపోవుటకు భగవంతుడు సమస్త సృష్టికి కర్తయని తెలిసికొనజాలడు. "అహం" అనునది నశించిపోయినపుడు మానవుడు తనకేమియు శక్తి లేనట్లు తెలుసుకొనును. అది నిజమునకు మహాదయయే. మానవునిపైన "నేను" "నీవు" భావములకోశము కప్పివేసి ఎంతవరకుండునో అంతకాలమునతనికి భగవంతుడు కనపడకుండగనే యుండిపోవును. అంతకాలమునుకూడ కపటభావమతనిలో నుండిపోవును. ప్రపంచములోగల సంబంధమంతయు కపటమైనదే (అనగా కృత్రిమమైనది) అనగా కోశముల సంబంధమే. ఒకనికి మఱొకనియందు ప్రేమ, ప్రీతులతిగాఢముగా నుండినయెడల వారిరువురి మనస్సులు కలిసిపోవును. ఒకరి మనస్సున నెట్టిభావములు పుట్టునో రెండవవాని మనస్సునగూడ నట్టిభావములే పుట్టుచుండును. కాని ఒకరిప్రాణము రెండవవాని ప్రాణముతో నేకముకాలేదు. ప్రాణము వెళ్లి ప్రాణప్రియునితో కలిసి ఏకమైపోవలెను. లోకములో చాలప్రేమగల ఇరువురు స్నేహితులు కలిసికొన్నపు డెంతసంతోషముగ నుందురు? అయినను, ఈ కలయిక కపటమైనదే, అనగా ఇది కాలుని కడుపులోనుండి కలియుటయే. ఏలననగా పైనుండి చేతులు కలుపుకొనుటయేకాని, శేషమంతయు తెరలోనే పడియుండును. భగవంతునితో కలిసినపుడు అది నిరావరణమైయుండును. ఆత్మ తన ప్రాణభూతమైన శబ్దముతో కలసిపోవుటకు, దానికి భగవంతునితో అసలైన సమ్మేళనము కలుగనేరదు. కేవలము కపటసమ్మేళనమువలననే ఇంత మహానందము గలుగుచున్నపుడు, ఆత్మకు శబ్దముతోనైక్యము గల్గినపు డెంతయఖండమైన ఆనందసంతోషములుగలుగునో యూహించుకొనుడు. ఆయానందమగ్నతా పరిస్థితికి స్థూలరూపముగ నొక సాదృశ్యము చెప్పవలెనన్నయెడల, నొక మానవుడుకాని, జంతువుకాని, అతిమధురసంగీతము వినుచున్నపుడు, దానిలో లీనమై మైమరచియుండు పరిస్థితితో పోల్చవచ్చును.

జీవులు అనేకస్థలములలో ప్రేమను పెట్టుకొనుచుందురు. ఈ బంధనములన్నియు దుఃఖదాయకములు. భగవంతునియందుప్రేమ సదాస్థాయిగనుండి శాశ్వతానందమునిచ్చును. ప్రాపంచిక ప్రేమనాశమానమును, దుఃఖదాయకమును. ఎవనికైనను మఱొకతియెడల గాఢమైన ప్రేమాభిమానములు ఉండినచోనతడు, వారిని కలుసుకొనుచుండవలెను, కాని వారి వైపునకు తిరగకుండగనైననుండిపోయినయెడల వారెట్లు సంతోషింతురు? అటులనే భక్తుడు భగవంతునిప్రేమించియు, వారిని కలుసుకొనునిమిత్తమై అభ్యాసములో కూర్చుండక ప్రాపంచికభావములు, ఆలోచనలతో నిండియుండిపోయినయెడల భగవంతుడు అతనియెడల నెట్లు ప్రసన్నుడు కాగలడు? భగవంతుడైతే జీవుడు తనతో కలిసికొనవలయునని యెల్లప్పుడు కోరుచూ జీవుని యాంతర్యములోనట్లు రమ్మని కేక కూడ పెట్టుచున్నాడు. కాని జీవుడు మాత్రము ప్రపంచము వైపునకే పూర్తిగా తిరిగిపోవుచున్నాడు. ప్రేమ ఎప్పుడుదయించునో అప్పుడే పని నెరవేరగలదు. ఆంతర్యమున పరిశుద్ధికూడకలిగి మాలిన్యమంతయు తొలగిపోవును. ప్రేమ భగవంతుడివ్వవలసిన మహావరదానము. ఆ వరదానమెవరికి లభించునో వారే మహాభాగ్యశాలురు. నూరు సంవత్సరములు ఆధ్యాత్మికాభ్యాసములు చేయుటకన్న నొకచిన్న ప్రేమకణమునకే యెక్కువ మహిమగలదు. కొద్దిగా గౌణాంగములో భగవచ్చరణధ్యానమును, వారి దర్శనము కొఱకు కొద్దివిరహబాధయు నెల్లపుడు నుండవలయును. ఇట్టి భావముకొఱకును, ఇట్టి విరహతాపము కొఱకును ప్రార్థన చేయుచుండవలెను. యుక్తసమయము వచ్చినపుడు తమ దివ్యేచ్ఛచే ఆవరదానము ననుగ్రహించెదరు. ప్రపంచములోని రాజ్యములు, సంపత్తులన్నియుకూడ ప్రేమయనెడి దుర్లభమహాసంపత్తితో పోల్చినచో కేవలము తుచ్ఛములు, పనికిమాలినవియును. కావున క్రమక్రమముగ లోలోపలనెట్టికోరికలు బంధనములు లేకుండ నశించిపోయినపిమ్మట ప్రేమ ప్రజ్వలించగలదు. కాని ఈ విషయములో తొందరపడకూడదు. ఆ భగవంతుడు చూపించునట్టి తమాషాలన్నిటిని చూచుకొనుచునే పోవలయును.

## 2003 అక్టోబర్ 19న పరమగురు మహరాజ్ సాహబ్‌వారి పవిత్ర భండారా శుభదినమున సాయంకాల సత్సంగానంతరము దయామయులైన హుజూర్ డా॥ప్రేమ్ సరన్ సత్సంగి సాహబ్ వారొసంగిన అమృత వచనము

రాధాస్వామి!

"బార్ బార్ కర జోర్ కర, సవినయ కరూఁ పుకార్।
సాధ సంగ మోహిఁ, దేవ నిత, పరమ గురూ దాతార్॥"

"ఓ పరమగురూ! సకల శ్రేయోదాతా! నేను మాటిమాటికి చేతులు మోడ్చి వినయపూర్వకముగ ప్రార్థించుచున్నాను. నాకు నిరంతరము సాధువుల సాంగత్యము లభించునట్లు చేయుడు."

ఈ శబ్దమును మీరు ఈనాడు రెండు పర్యాయములు వినునట్టి అదృష్టము లభించినది. మీరీశబ్దమువలన లాభమును పొందియుందురని నేనుతలంచుచున్నాను. పరమగురు మహరాజ్ సాహబ్‌వారు ఈ శబ్దమును రచించిరి. దానిలో సత్సంగ మహిమను వర్ణించిరి. అచంచలమైన భక్తిని ప్రసాదింపుడని ప్రార్థనచేయ ప్రేరేపించిరి. మరియు నిటుల చెప్పిరి.

"దయా కరో మేరే సాఇయాఁ, దేవ ప్రేమ కీ దాత్।
దుఃఖ సుఖ కఛు బ్యాపే నహీఁ, ఛూటే సబ్ ఉత్పాత్ ॥"

"ఓ నా ప్రభూ! దయను చూపించుడు. ప్రేమదానమునిండు. దుఃఖములు, సుఖములు నన్ను ప్రభావితమొనర్చకుండుగాక! సర్వక్లేశములు అంతరించుగాక!" ఈ విధముగ వారు పరమార్థమును సముపార్జించు త్రోవను చూపించిరి. అచంచలమైన భక్తి, దయానుగ్రహములతో ప్రేమ పొందుటను నేర్పిరి. పరమగురు మహరాజ్ సాహబ్‌వారు తమ వచనములలోను "డిస్కోర్సెస్ ఆన్ రాధాస్వామి ఫెయిత్"లోను మౌళికమును, అధికారికమును, వైజ్ఞానికమునైన రీతిలో రాధాస్వామి మత సిద్ధాంతములను చర్చించిరి. ఈ గ్రంధమును పరమగురు సాహబ్జీ మహరాజ్‌వారు "అమృతబచన్" అను పేరుతో హిందీలోనికి అనువదించిరి. వీనివలన మనలను లాభాన్వితులను చేసిరి.

ప్రాతఃకాల సత్సంగములో కొన్ని వచనాంశములు చదువబడినవి. ఇపుడును మీరు మరికొన్ని వచనముల అంశములను వినియున్నారు. వీని అన్నిటితో, మీకుగల పారమార్థిక సమస్యలు పరిష్కరించబడగలవు. అటులనే మీరు బాహ్యముగను సత్సంగము కూడ చేసికొనగలిగి, నియమపూర్వకముగ మీకుపదేశించిన ప్రకారము అభ్యాసములో కూర్చొనుచు, మన మహనీయ పూజ్య సంత్ సద్గురువుల ఆదేశములననుసరించి, సేవ చేయుచుండినచో మీకు సాఫల్యము చేకూరకుండుటకేకారణము లేదు. కొద్ది, గొప్ప కాలవ్యవధానమును వదలి మీరు నిశ్చయముగ మీ పరమార్థ లక్ష్యమును తప్పక సాధించెదరు.

సాధారణముగ మీ సమస్యలు పరమార్థమునకు సంబంధించినవే యైయుండవు. మీ శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక, పారివారిక సమస్యలు ఉండి, వాటితో మీరు పోరాడుచుందురు. తరచుగా మీ మనసులో నిటుల విచారించుచుందురు. మాకుగల దుఃఖములు, రోగముల కారణముగ మేము పరమార్థమును సాధించలేకున్నాము. కాని నాకు తెలసినంతవరకు...

దుఃఖమే సుమిరన సబకరే, సుఖమే కరేన కోయ్।
జోసుఖమే సుమిరన కరే (తో) దుఃఖ కాహే కోహోయ్॥

"దుఃఖములో నందరు స్మరణ చేయుదురు. సుఖముగ నున్నపుడెవరును చేయరు. సుఖముగ నున్నపుడు స్మరణ చేయుచుండినచో దుఃఖములేల కలుగును."

ఇటుల దుఃఖములు, విపత్తులు వచ్చుటచే మీ పరమార్థ సాధనకు ఆటంకము కలుగుచున్నదనుటసరియైనది కాదు, అటుల నగుచుండినచో మీలో ప్రేమ, ప్రతీతులు కొరవడినవని స్పష్టమగుచ్నుది. మరియు నెంతవరకు మీరు రాధాస్వామి దయాళురి చరణకమలములందు అచంచలమైన ప్రతీతిని కలిగియుండరో అంతవరకు మీకు వారి సంపూర్ణ సహాయము ఎటుల సంప్రాప్తము కాగలదు. మీరిపుడిపుడే వినిన వచనములో నిటుల చెప్పబడియున్నది. మనకు కలుగు దుఃఖములు. రోగములు వారి విశేష దయకు ద్యోతకములు మరియు నందులోనే మన పరమార్థము అధికముగ సాగును. ఆ సమయములో మీరేప్రయత్నము చేయుదురో, దానివలన సంప్రాప్తమగు లాభము, ఉత్పన్నమగు ప్రతీతి సుఖసమయములో నెపుడును సంప్రాప్తము కానేరదు.

రాధాస్వామి దయాళురు మనకు రెండు చేతులలోను లడ్డూలను ప్రసాదించియున్నారు. ఒక చేతిలో పరమార్థపు లడ్డూను, మరొక చేతిలో స్వార్థపు లడ్డూను ఇచ్చియున్నారు. మనము వీనిరెండిటిని సంతులనము చేసుకొనుచుండినచో, మనము జీవితములో ఉత్తమ తరగతికి చెందినవాటినన్నిటిని పొందుచునే మన పరమార్థ లక్ష్యమువైపునకు పురోగమించకలుగుచుందుము. అటుల కాకపోవుటకు ఏ కారణమును లేదు.

తరచుగా సత్సంగులవద్దనుండి వచ్చు పత్రములవలనను, వారితో మాటలాడు సమయమునను ప్రకటమగు విషయమేమనగా, వారి పిల్లలు సత్సంగమునకు వచ్చుటలేదు. మరియు సత్సంగ సంస్కృతికి విరుద్ధమైన వ్యసనములలో చిక్కుకొని, చేయకూడని కార్యములను చేయుచున్నారనియు చెప్పుదురు. ఉదాహరణకు శాకాహార భోజనమును విడనాడి, మాంసాహారమును తినుచున్నారు. మరియు మత్తుపదార్థములను సేవించుచున్నారు. పిల్లలలో సత్సంగముయొక్క మంచి సంస్కారములను మొదటినుండియే కలుగచేసి యుండినచో ఇట్టిస్థితి సంభవించదు. మరొక కారణమేమనగా, మీరు తరచుగా పిల్లల వివాహములను సత్సంగేతర కుటుంబములతో చేసివేయుదురు. మొదట, చిన్నతనములో పిల్లలను మీతో బాటు సత్సంగములోనికి తెచ్చుటలేదు. వారిలో సత్సంగమనిన అభిరుచిని పెంపొందించుటలేదు మరియు వారికి సత్సంగేతర కుటుంబములలో పెండ్లిచేసి వారిని ఇంకను దూరముగ చేసివేయుచున్నారు. ఆడపిల్లల వివాహములు సత్సంగేతర కుటుంబములలో జరిగినచో తత్ఫలితముగ నాకు వచ్చు అనేక పత్రములవలన తెలియుచున్నటుల, ఆ పిల్లలు అత్యంత దుఃఖములను, విపత్తులను అనుభవించుచున్నారు. హుజూర్ మెహతాజీవారు మరియు హుజూర్ డా॥ లాల్ సాహబ్‌వారు ఈ విషయములో సెలవిచ్చిన వచనములలో, సత్సంగులు సత్సంగ కుటుంబములలోనే వివాహసంబంధములను ఏర్పరచుకొనవలెనని నొక్కిచెప్పియున్నారు. ఆ వచనములను మీరు మరల

చదువుకొనవలయును.

రాధాస్వామి సత్సంగ సభ అధ్యక్షులవారు కొన్ని శబ్దములు, వచనములయొక్క సంకలనమును తయారుచేసియున్నారు. అది పిల్లలకు, యువకులకు చాల ముఖ్యమైనది. అందు సంక్షిప్తముగ సత్సంగ సందేశముల సిద్ధాంతములు సరళమైన భాషలో మన పూజ్య సంత్ సద్గురువులు రచించిన శబ్దములు, వచనములనుండి ఎంచి తీయబడియున్నవి. ఈ సంకలనము రాబోవు ఒకటి రెండు నెలలలో మీకు లభ్యముకాగలదు. పిల్లలు, యువకులు దీనివలన లాభమును పొందగలుగుదురు.

తరచుగా మీ సమస్యలు జీవికోపార్జనకు సంబంధించినవై యుండును. మీరు నిరుద్యోగులై యుందురు. మీకేఉద్యోగము దొరకదు. ఈ సందర్భములో దయాల్బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థులు కొంత ప్రయత్నము చేసియున్నారు. వారొక సమితిని ఏర్పాటు చేసిరి. (Placement Assistance Cell). ఈ సమితి ఒక నెట్‌వర్కు (Net work) ను ఏర్పాటుచేసియున్నది. మీరు మీ ప్రాంతీయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి, బ్రాంచి కార్యదర్శి ద్వారా ఆ నెట్‌వర్క్‌తో సంబంధమును కలుగచేసికొని మీ జీవికోపార్జన సమస్యను పరిష్కరించు ప్రయత్నము చేసినచో మీకు కొంతవరకు సాఫల్యము తప్పక చేకూరును.

కొన్ని సంవత్సరములకు ముందు ఈ బ్రాంచి సత్సంగములలో నొక సలహా సమితిని కూడ ప్రారంభించియున్నారు. అది ఇపుడు నిద్రాణావస్థలో నున్నది. దానిని మరల కార్యశీలముగ చేయవలసిన అవసరమున్నది. ఈ సందర్భములోను ప్రయత్నములు జరుగుచున్నవి. రాధాస్వామి సత్సంగ సభ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రాంతీయ అధ్యక్షులతో సంప్రదించి ఈ విషయములోను ఆచరణాత్మకముగా ముందడుగు వేయవలసియున్నది. వీటి అన్నిటి తాత్పర్యమేమనగా మీకు అనేక సమస్యలు కలవు. వానిలో అధికభాగము మీ బ్రాంచిలోనే పరిష్కరించబడగలవు. అచట కానిచో, జిల్లా సంఘములలోను, అచటను కానిచో ప్రాంతీయ సంఘములలోనో పరిష్కరించుకొనవలెను. అచట కూడ పరిష్కరింపబడజాలనిచో, రాధాస్వామి సత్సంగ సభ, దయాల్బాగ్ వరకు తీసికొనిరావలయును. ఏలనన, మీ సమస్యలు వాస్తవికముగను, యథార్థముగను బ్రాంచి సత్సంగములోనే సంపూర్ణముగ అవగాహన చేసికొనబడగలవు, దూరముగనున్న కేంద్రస్థానములో కాదు.

అందుచే, నేను మరల ఒకసారి మీకు విన్నవించుచున్నాను. మీరు పరమగురు మహరాజ్ సాహబ్ వారి ఏ శబ్దమును, వచనములను ఈ రోజున వినియున్నారో, వానిని హృదయములందు అంకితము చేసికొనుడు. వాని ప్రకారము ఆచరింపుడు. అపుడు వారు చెప్పినటుల లాభమును, సుఖమును పొందగలుగుదురు. మీరు పరమగురు మహరాజ్ సాహబ్‌వారి 'బినతి' శబ్దమును ఈ విధముగ తీసికొనుడు.

"బార్ బార్ కర జోర్ కర సవినయ కరూఁ పుకార్।
"సతసంగ సేవా" దేవ నిత, పరమగురూ దాతార్॥

అనగా "దినదినము నాకు సత్సంగము, సేవ సంప్రాప్తమగునటుల వరదానము ననుగ్రహింపుడు."

అటుల నొనర్చినచోనది నేటి సందర్భమునకనుకూలముగ

## స్మృతి చిహ్నము - 3
### పరమగురు మహరాజ్ సాహబ్ వారి మూర్తిమత్త్వము

**49.** వివిధకార్యములు నెరవేర్చు విషయములో నితరులతో వ్యవహరించునపుడు మహరాజ్‌సాహబ్ వారెల్లపుడు స్థిరనిశ్చయముతో నిర్భయముగను, నిష్కపటముగను ప్రవర్తించుచు ధాటిగ మాట్లాడెడివారు. వారణాసిలో నొక దివ్యజ్ఞానసమాజ సమావేశమునకు శ్రీమతి అనీబిసెంటు, ఒకసారి వారి కాహ్వానమును పంపించగా, వారాయాహ్వానమును నిరాకరించుచు తమకట్టియభిరుచి లేదని కబురంపిరి.

**50.** ఒకసారి అలహాబాదు సత్సంగములో శబ్దపాఠమైన పిదప చాచాజీ సాహబ్ గారు, అప్పుడలహాబాదు సత్సంగములో గురుముఖుడుండెనని యకస్మాత్తుగ వాక్రుచ్చిరి. తమరి నంతవరకెన్నడును సద్గురువుగ నెంచనీయకుండిన మహరాజ్ సాహబ్ వారు వెంటనే మందహాసముతో "నేనుమట్టుకు వారణాసికి చెందినవాడి"నని సెలవిచ్చిరి. ఆ ఛలోక్తి యచ్చటి సత్సంగులందరకు వినోదము గలిగించెను.

**51.** 1904 సం॥రములో ఆగ్రా పీపల్‌మండీలో కేంద్రీయపాలక సమితి సమావేశము జరిగెను. ఆ సమావేశములో భక్తులచే రాధాస్వామి దయాళునికి భేంటుగ నర్పింపబడినట్టి, విలువగల దుస్తులును, గృహోపకరణములను, వెండి, బంగారు సామానులును వాడుకలేక పడియున్నందున చెడిపోవుచుండుటచే మహరాజ్ సాహబ్ వారి నా సామానుల నుపయోగింపవలసినదిగ గోరునట్లొక తీర్మానము ప్రతిపాదింపబడినది. అరగంటకుపైగా, నా తీర్మానమును గురించి చర్చ జరిగెను. మహరాజ్ సాహబ్ వారంతసేపూనచ్చటనేయుండిరి గాని మాట్లాడకనే వినుచునుండిరి. తుదకందరును ఆ ప్రతిపాదనను గురించి మహరాజ్ సాహబ్ వారి యభిప్రాయమును దెలిసికొనలసియుండునని యోచించి, వారి కావిషయమును మనవి చేసిరి. వారంతట తమ సహజ గాంభీర్యముతో నిట్లు సెలవిచ్చిరి. "నేనే సంత్ సద్గురువుగ సర్వాధికారము గల్గియుండునెడల నన్నీ విషయములో నాజ్ఞాపించుట గాని, తీర్మానములచే బద్ధునిగ జేయుటగాని మరొకరి పనిగాదు. అట్టి స్థితిలో నేనే నాకు యుక్తమని తోచినట్లు చేయగలను. అట్లుగాక, నుండును. సాధుసంగ మనగా తాత్పర్యమిదియేనని వారి వచనములవలన స్పష్టముగ తెలియుచున్నది.

"సాధసంగ మోహిఁ దేవ నిత, పరమ గురూ దాతార్ ।
సత్‌సంగ సేవా దేవ నిత, పరమ గురూ దాతార్ ॥"

"ఓ పరమ దయాళా! సద్గురూ। నాకు సాధు సాంగత్యమును ప్రసాదింపుడు."

"ఓ పరమ దయాళా! సద్గురూ। నాకు సత్సంగమును, సేవను ప్రసాదింపుడు."

***

"నేను మీ తీర్మానముచే బద్ధుడనై యుండవలయునన్నచో, మీరందరును నాయెడల చూపదలచుకొనినయసాధారణ గౌరవ ప్రతిపత్తులకు నేనర్హుడనే గాను". ఈ సమాధానముతోనందరు నిరుత్తరులై యాప్రశంసనే విడిచిపెట్టిరి.

**కుమారుల వివాహములు**

**54.** మహరాజ్ సాహబ్ వారి పెద్దకుమారుడైన శ్రీగురుచరణ్ నివాస్ అను ఘసీటుభైయా గారి వివాహము అలహాబాదు జిల్లాలో నొక కుగ్రామములో జరిగెను. పెండ్లికుమార్తె గారింటికి మహరాజ్ సాహబ్ వారు ఏనుగు మీద నెక్కి యూరేగింపుతో వెళ్ళిరి. సత్సంగులందరును శబ్దములు పాడుకొనుచు సంతోషముతో గంతులు వేయుచు ఆ ఊరేగింపుతో కలిసి వెళ్ళిరి. పెండ్లి కుమార్తె గారింట బ్రాహ్మణులకు వేరే భోజనపంక్తి నేర్పాటుచేయవలయునని పెండ్లికుమార్తె తండ్రి యనిరి. ఈ విషయము తెలియగనే, సత్సంగులెవరును బ్రాహ్మణులకంటె తక్కువ వర్ణస్థులు కారని మహరాజ్ సాహబ్ వారాయనకు కబురంపిరి.

**55.** మహరాజ్ సాహబ్ వారి రెండవ కుమారుడు శ్రీగురుసరన్ నివాస్ అను గుల్లూభైయ్యాగారికి పండిట్ నిర్మల్ చంద్ర బెనర్జీ అను నిర్మలబాబుగారి మనుమరాలినిచ్చి పెండ్లి చేసిరి. ఆ పెండ్లి రెండు భిన్న రాష్ట్రముల వారి మధ్యన జరుగుటచే నసాధారణమై యుండెను. సవర్ణులగు బ్రాహ్మణులందుకాక్షేపణ చేయగా, మహరాజ్ సాహబ్ వారు వారితో తమలో నొకయుత్తమ విద్వాంసుని పంపించి, యావివాహము శాస్త్రవిరుద్ధమని సిద్ధపరచ వలసినదని చెప్పిరి. ఆ విద్వాంసుడు వచ్చెను గాని, యాపండితుల యాక్షేపణను సమర్థించుటకొక్క వాదమునైన జెప్పలేక నిశ్శబ్దముగ వెళ్ళిపోయెను.

ఈ పెండ్లి రోజులలో మహరాజ్ సాహబ్ వారు షట్శాస్త్రముల మాదిరిగ, సంస్కృత భాషలో "ప్రేమసూత్రము"లను పేరుతో నొక సూత్రగ్రంథమును రచించవచ్చునని సెలవిచ్చి, కొన్ని సంస్కృతసూత్రములను గూడ జేసిరి. "అథప్రేమసూత్రం వ్యాఖ్యాస్యామః" "సచ్చిదానంద స్వరూపం చైతన్యం" వగైరా వగైరా.

**56.** అప్పటి కాలపుటలవాట్ల ననుసరించి కొందరు బంధుమిత్రులు పెండ్లివారి వినోదార్థమై యొక వేశ్యను బిలిపించిరి. ఆమె భగవంతుని గురించి ప్రేమ, విరహపూరితమైన యొక పాటను భావపూరితురాలై మనసును కరగించునట్లుగ పాడెను.

హమ్‌నే దర్ పరదా తుఝే, శమ్సు జబీఁ దేఖ లియా ।
అబ్ న కర్ పరదా తూ, ఎ పరదా నశీఁ దేఖ లియా॥1॥

తేరే దీదార్ కీ థీ, ముఝుకో తమన్నా సో తుఝే ॥
లోగ్ దెఖేంగే వహాఁ, హమనే యహీఁ దేఖ లియా ॥2॥

హమ్ నజర్‌బాజోఁ సే తూ, ఛిప న సకా జానే జహాఁ ॥
తూ జహాఁ జాకే ఛిపా, హమ్‌నే వహీఁ దేఖ లియా ॥3॥

కాబా న దైరో, మసజిదో- బుత ఖానే మేఁ ।
ఇససే క్యా బహస హై, దేఖా హై కహీఁ దేఖ లియా॥4॥

నికలీ మంసూర కే ఖూఁ సే, యహ అనల హక్ కీ సదా ।
దార పర చఢకే తుఝే, శమ్సే జబీఁ దేఖ లియా ॥5॥

**అర్థము :** దినకరునివలె దేదీప్యమానమగు ముఖ తేజస్సుతో నొప్పారు నోప్రియతమా! తెరచాటున నున్న నిన్ను నేఁజూచితిని దాగికొనియున్న ఓ ప్రియతమా, నీవిఁక తెరచాటున నుండి యీవలకురమ్ము. నిన్ను నేఁగనుగొంటిని.

1. నేను నీదర్శనము కొరకు తీవ్రాసక్తితో నుంటిని. ఇతరులు నిన్ను ఉత్తమలోకముల కేఁగి దర్శించుదురుగాని, నేనిచ్చటనే నిన్ను దర్శించితిని.

2. సకల సృష్టికిని ప్రాణమయినవాడా! ప్రియతముని కనుగొనుటలో నేర్పరులమైన మావద్దనుండి నీవు దాగికొనుట యసంభవము. నీవెచ్చట దాగి యుంటివో, అచ్చటనే మేము నిన్ను కనుగొంటిమి.

3. నిన్ను నేను కాబాలోనా లేక దేవాలయమందా, మసీదునందా, విగ్రహారాధన స్థలమందా లేక యెచ్చట చూచితి నని యడుగనేల? ఎచ్చట జూచిననేమి, నిన్ను నేను కనులారాఁ జూచితిని.

4. "నేనే ప్రభువును", "నేనే ప్రభువును" అను వాణి మంసూరు రక్తకణముల నుండి మారుమ్రోగెను. దినకరునివలె దేదీప్యమానమయిన ముఖ తేజస్సుతో నొప్పారునట్టి హే ప్రియతమా, నిన్ను నేను శూలాగ్రభాగమున నెక్కి జూచితిని.

5. మహరాజ్ సాహబ్ వారతిప్రసన్నులై తమ పైనున్న యమూల్యమయిన శాలువనావేశ్యకిచ్చివేసిరి. ఆమె ఆ శాలువను తీసికొని వారి చరణములకు మ్రొక్కెను. ఆ వెలయాలి కనపరచిన భక్తి పారవశ్యము యొక్క దృశ్యమచ్చటనున్న వారందరకు కన్నీరు కారునట్లు మనస్సును కరిగించెను. సత్సంగులామెను తమ కాశాలువ నిమ్మనిగోరి, అందుకు 500 రూప్యములు క్రయధనము నిచ్చుటకు సిద్ధమయిరి. కాని యామెయాశాలువ నేమిచ్చినను గూడ వదలిపెట్టుటకిష్టపడలేదు. ఆమె వెంటనే తన కుటుంబము వారితో. తాను చనిపోయినపుడు తన శరీరమునాశాలువతో కప్పవలెనని కోరెను. కొద్దిరోజుల తరువాత నామె చనిపోయినపుడు వారామె కోరిన ప్రకారమే చేసిరి. ఆమెను ఆ పరమప్రభువు తన శరణ్యములోనికి దీసికొనిరనుట కే సందియమును లేదు.

***

Proprietor Dayalbagh Press & Publications Pvt. Ltd., Published by Sri L.V.S.L. Narasimham at 24-5-4, Raja Rama Mohan Roy Road, Kakinada - 533 004 and printed by Sri L.V.S.L. Narasimham at Mohan Offset Printers, Kakinada, Editor : Sri L.V.S.L. Narasimham Mob.: 9490188815